కూరెల్లలో చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

తంగళ్లపల్లిలో హాజరైన భారీ జనం

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- ప్రచారానికి పోటెత్తిన జనం

కోహెడ, నవంబర్ 24 : మండలంలో చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి ఆశీర్వదించాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని తంగళ్లపల్లి కూరెల్ల, ధర్మసాగర్‌పల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. మండలంలో రూ.62కోట్లతో 8 చెక్‌డ్యామ్‌లు నిర్మించినట్లు తెలిపారు. శనిగరం ప్రాజెక్టుకు రూ.23 కోట్లు, సింగరాయ ప్రాజెక్టుకు రూ.5కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అభివృద్ధి పనులు చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని షేర్ అలీనగర్ గ్రామస్తులు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి , జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ నాగరాజు జ్యోతి, సీనియర్ నాయకులు కర్ర రవీందర్, తిప్పారపు శ్రీకాంత్, తైదల రవీందర్, గాజుల రమేశ్, అబ్దుల్ రహీం, కోహెడ పరశురాములు, లోనె స్వరూప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కోనె శేఖర్, అబ్దుల్ ఖదీర్, గవ్వ వంశీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కే గౌడ సంఘం మద్దతు'

చిగురుమామిడి: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘం ప్రతినిధులు

చిగురుమామిడి, నవంబర్ 24: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు బీఆర్ఎస్ గౌడ సంఘం నాయకుల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని నియోజకవర్గంలోని భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవీందర్ గౌడ్, ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, పైడిపల్లి రవీందర్, బొమ్మగాని రాజేశం ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్యతో కలిసి బీఆర్ఎస్ గౌడ సంఘం మండల ఇన్‌చార్జి చెప్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో గౌడ కులస్తులకు ఎలాంటి అభివృద్ధి పథకాలు అందలేదన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవనాలు, గీత కార్మికులకు పింఛన్లు, అనారోగ్యం పాలైతే ఎల్‌వోసీలు అందాయని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల్లో గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పించిందన్నారు. బీఆర్ఎస్ మినహా ఏ పార్టీల్లోకి గౌడ కులస్తులు వెళ్లరని ప్రకటిస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి సతీశ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మండలంలోని గౌడ కులస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీపీ కొత్త వినీత మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. అభివృద్ధి చేసిన వారికి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గౌడ సంఘం ప్రతినిధులు, అధ్యక్షులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా లింగారెడ్డి

చిగురుమామిడి, నవంబర్ 24: చిగురుమామిడి మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల శాఖ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి పన్యాల రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చారు. చిగురుమామిడి మండలాధ్యక్షుడిగా పనిచేసి న దొమ్మాట కృష్ణారెడ్డి ఉద్యోగోన్నతిపై బదిలీ కాగా, ఆయన స్థానంలో నూతన అధ్యక్షుడిగా ఉల్లంపల్లి పాఠశాలకు చెందిన ఇనుకొండ లింగారెడ్డిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో జిల్లా అధ్య క్షుడు ముసుకు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక బాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు బి.సత్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు ప్రతాపరెడ్డి, రఘుపతి రెడ్డి, మళ్ళీ నాదశాస్త్రి, శంకర్, జిల్లా బాధ్యులు విక్రమ్, మల్లేశం, అనిల్, సునీత తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

వీణవంక, నవంబర్ 24: ట్రాక్టర్ పై నుంచి కిందపడి తీవ్రగాయాలయిన మహిళను హన్మకొండకు తీసుకువెళ్ళి చికిత్స అందిస్తుండగా మృతిచెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దానవేన స్వరూప (45) గురువారం జమ్మికుంటలో జరిగిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజయభేరికి వెళ్ళి వస్తుండగా వల్భాపూర్-నర్సింగాపూర్ గ్రామాల మధ్య ప్రమాద వశాత్తు ట్రాక్టర్ నుండి కిందపడగా తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే జమ్మికుంటకు అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా రాత్రి మృతిచెందింది.స్వరూప భర్త గతంలోనే మృతిచెందగా ఇద్దరు కూతుళ్ళను కూలీ పని చేసుకుంటూ పోషిస్తుంది.అనాథలయిన ఇద్దరు ఆడపిల్లలను ఆదుకోవాలని, స్వరూప మృతికి కారణమయిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సిరిసేడులో ఫ్లాగ్ మార్చ్

సిరిసేడులో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

ఇల్లందకుంట, నవంబర్ 24: ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు చేసినట్లు హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలోని సిరిసేడు గ్రామంలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 65 మంది పోలీసులతో మండల కేంద్రంతో పాటు సిరిసేడులో కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలు, 100 డయల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి- విజిల్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జమ్మికుంట, హుజూరాబాద్ సీఐలు రమేశ్, సంతోష్‌కుమార్, ఎస్ఐలు రాజ్‌కుమార్, అసిఫ్, పోలీసులు ఉన్నారు.

'కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలి'

ఎక్లాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్

సైదాపూర్, నవంబర్24: రానున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు వొడితల ఇంద్రనీల్ ప్రజలను కోరారు. మండలంలోని ఎక్లాస్‌పూర్, జాగీర్‌పల్లి, సర్వాయిపేట, వెన్కేపల్లి, ఆకునూర్, వెంకటేశ్వర్లపల్లి , ఎలబోతారం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ సర్కారును మరోసారి ఆదరించి, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు కొత్త రాజిరెడ్డి, ఏనుగుల ఐలయ్య, బొడిగ పద్మజ, తొంట కాంతమ్మ, మ్యాకల శిరీష, నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయి శెట్టి చంద్రయ్య, పోలు ప్రవీణ్, చిక్కులసంపత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మర ప్రచారం

సైదాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సైదాపూర్, నవంబర్24: మండలకేంద్రంలో సైదాపూర్, వెన్కేపల్లి, ఎక్లాస్‌పూర్, రాయికల్‌తండాతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. సీఎం కేసీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, నాయకులు అనగోని వీరన్నగౌడ్, పైడిపల్లి రవీందర్, కూతురు విద్వాన్‌రెడ్డి, బోనగిరి అనిల్, నిఖిల్, మహేశ్, మారుతి పాల్గొన్నారు.

పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లి ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్, బీఆర్ఎస్ శ్రేణులు

చిగురుమామిడి, నవంబర్ 24: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎంపీపీ కొత్త వినీత, సర్పంచులు కానుగంటి భూమిరెడ్డి, సన్నీల్ల వెంకటేశం, జక్కుల రవి కోరారు. శుక్రవారం మండలంలోని బొమ్మనపల్లి, చిగురుమామిడి, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, ముదిమాణిక్యం గ్రామాల్లో వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సతీశ్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్వల రాజేశ్వర్ రెడ్డి, గ్రామాధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, కత్తుల రమేశ్, కల్వల సంపత్ రెడ్డి, ఎస్కే సిరాజ్, బోయిని రమేశ్, గ్రామ ఇన్‌చార్జి కరివేద మహేందర్ రెడ్డి, నాయకులు చెల్పూరి విష్ణుమా చారి, ముంజ వెంకన్న, ముంజ ప్రకాశ్, చెప్యాల నారాయణరెడ్డి, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, బండి అంజరెడ్డి, జక్కుల బాబు తదితరులు పాల్గొన్నారు.